1.8.1997 | Phone: 327354 | Regd. No. HNL 18 | 0.25


# జమీన్ రైతు

నెల్లూరు జిల్లా ప్రత్యేక సంచిక







# నెల్లూరు మెడికల్ కాలేజికి మెలికపడిందా?

నెల్లూరు జిల్లా ఏ జన్మలో ఏ ...ం చేసిందో, ఎవరి శాపానికి ... కాని ఏ మంచి పని ...న్నా సవాలక్ష ఆటంకాలు, సమస్యలు తప్పడం లేదు. మెడికల్ కాలేజి విషయంలోనూ ఈ అనవాయితీ పునరావృత మయ్యేట్లుంది. చేతికి వచ్చినట్లే వచ్చి, నోటికి చేరే లోపల జారి పోయేట్లుంది.

మూడున్నర దశాబ్దాల స్వప్న సాఫల్యంగా నెల్లూరులో మెడికల్ కాలేజి స్థాపించ డానికి పారిశ్రామిక వేత్త శ్రీ గునుపాటి వెంకట కృష్ణారెడ్డి (జివికె) ముందుకు వచ్చారు. ఆరుకోట్ల రూపాయలు ప్రభుత్వానికి డిపాజిట్ చేసి, కాలేజిని అభివృద్ధి చేయడానికి సిద్ధపడ్డా రాయన. అంత మొత్తం విరాళం ఇవ్వగల్గిన ఔదార్యం జిల్లాలో మరెవ్వరికీ లేదు; ఆ మొత్తం ఇవ్వనిదే ప్రభుత్వం అనుమతి ఇవ్వదు. జివికె పుణ్యాన నెల్లూరీయుల కల నిజమౌతుందని సంతోష పడే సమయంలో – పెద్ద మెలిక పెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు. మెడికల్ కాలేజిని పెద్దాస్పత్రి ప్రాంగణంలో నెలకొల్ప డానికి అనుమతి ఇవ్వాలని అడిగారు జివికె. స్వర్గీయ దొడ్ల సుబ్బారెడ్డి కోరికా అదే! ఎప్పటికైనా అక్కడ కాలేజి స్థాపించాలనే వుద్దేశ్యంతోనే ఆస్పత్రికి 90 ఎకరాల సువిశాల స్థలం సేకరించి పెట్టారాయన. అయితే అది ఇప్పటి మార్కెట్ ధరల ప్రకారం 60 కోట్లకు పైగా విలువ చేస్తుంది కాబట్టి, విమర్శలకు తావిచ్చినట్లవు తుందేమోనని ముఖ్యమంత్రి భయ పడ్తున్నారు. కాలేజి కమిటీకి కలెక్టర్‌ను అధ్యక్షుడిగా పెట్టాలని ఇదివరకు నియమం వుండేది; దాతల అభ్యంతరం వల్ల దాన్ని సడలించి, దాతలే ఛైర్మన్‌గా వ్యవహరిం చేందుకు అనుమతిస్తున్నారు. దీని ప్రకారం విరాళమిచ్చే వారి స్వంతమై పోతుంది కాలేజి. అందువల్లనే చంద్రబాబు అంతగా తటపటా యిస్తున్నారు.

అయితే మెడికల్ కాలేజికి అంతకు మించిన స్థలం టౌన్‌లో వేరొకటి లేదు. కాదంటే టౌన్‌కు దూరంగా వెళ్లాలి. పది పదిహేను కిలోమీటర్ల దూరంలో కాలేజి స్థాపిస్తే – దానికి అక్కడే అనుబంధ ఆస్పత్రి నిర్మించ వలసి వస్తుంది. అది రోగులకు అసౌకర్యం; విద్యార్థులను టౌన్‌లోని ఆస్పత్రికి రప్పించా లంటే రోజూ చికాకు. స్థలం మారిస్తే ఇన్ని సమస్యలు వస్తాయి. ఈ చిక్కుముడి విప్పగల్గితే తప్ప కాలేజి ప్రారంభం అయోమయమే!

**పెద్దాస్పత్రి ప్రాంగణం ఖరీదైనదనే సాకుతో జివికె ప్రతిపాదనకు అభ్యంతరం!**

## విఆర్ కాలేజి సంసిద్ధత!

ఏ కారణం వల్లనైనా జివికె వెనక్కు వెళ్తే, మెడికల్ కాలేజి ప్రారంభించ డానికి తాము సిద్ధమేనని చెప్తున్నారు విఆర్ కాలేజి కార్యదర్శి ఆనం వివేకానంద రెడ్డి. 6 కోట్ల డిపాజిట్‌కు అవసరమైన ఆస్తులు చూపించి, కాలేజి స్థాపించాలన్నది వారి ఆలోచన. ఆ ప్రకారం దరఖాస్తు సమర్పిస్తున్నారు.

## చంద్రమోహన్ పట్టుదల

ఎన్ని మెలికలు పడినా, ఎన్ని అభ్యంతరా లెదురైనా తన మంత్రిత్వ కాలంలోనే మెడికల్ కాలేజి సాధించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గట్టి పంతంతో పనిచేస్తున్నారు. జివికెను అంత పెద్ద మొత్తం విరాళానికి వప్పించింది కూడా చంద్రమోహనే! స్థలం వివాదం పెద్ద సమస్య కాదని, దాన్ని ఎట్లనే పరిష్కరించి ఈ ఏడాదే క్లాసులు ప్రారంభించేలా చూడాలని ఆయన ప్రయత్నిస్తున్నారు.

ఎన్నో దశాబ్దాల తర్వాత ఈ విషయంలో ఇంత మాత్రం కృషి జరుగు తున్నది. ఈ వేడి మీదనే దాన్ని సాధించడం అవసరం. అయితే

కొరవ 4 పేజీలో

## పదవి, పరువు రెండూ ఖాళీ!



బీహార్ ముఖ్యమంత్రి కుర్చీకి ఫెవికాల్ వేసి అంటించుకొని శాశ్వతంగా కూర్చుండి పోవాలని కలలు కన్న లల్లూ ప్రసాద్ యాదవ్ కోరిక నెరవేర లేదు. కోర్టుల నుంచి వచ్చిన వత్తిడి తట్టుకోలేక, ఏడుపు ముఖంతో రాజీనామా సమర్పిం చేశారు. ఇంత కాలం కుర్చీ కోసం పలవరించి.





VIMAL®
A RELIANCE PRODUCT

ONLY VIMAL

EXCLUSIVE VIMAL SHOW ROOM

తేది 8-8-97 శుక్రవారం

ఉ॥ గం॥ 9-45 ని॥లకు

శుభారంభం

SUITINGS, SHIRTINGS, SAREES,
DRESS MATERIAL AND READYMADES

TRUNK ROAD, GANDHI STATUE CENTRE,
NELLORE - 524 001. A. P. PHONES : 325428, 326330.

**ఓన్లీ విమల్**

**పరిచయ కూపన్**

పేరు:...............................

.....................................

చిరునామా:..........................

.....................................

.....................................

ప్రక్కనున్న ప్రకటనలోని ఓన్లీ విమల్ భవనం ఫోటో కత్తిరించి, దానికి కూపన్ జతచేసి, పేరు, చిరునామా వ్రాసి పోస్టులో కాని, స్వయంగా కాని ఆగస్ట్ 30 తేది లోపల షోరూంకు చేర్చండి; అందిన కూపన్లలో డ్రా ద్వారా ఒకరికి రూ.3 వేల విలువైన వస్త్రాలు కానుకగా అందిస్తాం.

SADHANA PUBLIC SCHOOL NELLORE
సాధన Sadhana
GAYATHRI NAGAR, NELLORE - 4.

# S.S.N. మరో కానుక CHALLENGE EAMCET



# S.S.N. కోచింగ్ సెంటర్

ఒంగోలు. ఫోన్ : 33911, 33912, 33913

కోటి రూపాయల వ్యయంతో ప్రత్యేకముగా కోచింగ్ కొరకు భవనాలు నిర్మించి ప్రారంభించబడుచున్న సంస్థ

**S.S.N.**

రాష్ట్రంలో EAMCET కోచింగ్‌లో విశేష అనుభవము కలిగిన లెక్చరర్‌కు రూ. 5లక్షలు ఇచ్చి నియమించిన సంస్థ.

**S.S.N.**

EAMCET -97 లో మెడికల్ 2000 లోపు ఇంజనీరింగ్‌లో 4000లోపు ర్యాంకులు వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ట్యూషన్ ఫీజుగాని, మెస్ ఫీజు గాని చెల్లించనవసరము లేదు

## కోచింగ్ ఫీజు వివరములు

Hostel Students కు Rs. 18,000/-

Day Scholars కు Rs. 6,000/-

ప్రతి విద్యార్థి తప్పనిసరిగా EAMCET EXAM వరకు ఉండవలెను.

EAMCET -97లో మెడికల్ 2001 నుండి 4000 లోపు, ఇంజనీరింగ్‌లో 4001 నుండి 8000 లోపు ర్యాంకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు మెస్ ఫీజు రూ. 12,000/- లు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది.

## 1st BATCH

క్లాసులు 6-7-97 నుండి జరుగుచున్నవి.

## IInd BATCH

క్లాసులు 6-8-97 న ప్రారంభమగును.

- ఇంటర్, డిగ్రీ చదువుచున్న డేస్కాలర్స్ విద్యార్థులకొరకై Evening Classes నిర్వహించబడును.
- Day Scholars కు బస్సు సౌకర్యము కలదు.

కరస్పాండెంట్
యల్లటూరి రామకృష్ణారెడ్డి


### శీలం గూర్చి సాక్షి శివానంద్



కన్యత్వం అనేది 'శీలం'కు సంబంధించినదైతే - ఆ శీలం ఆడదానికే కాదు. మగవాడికి కూడా చాలా ముఖ్య మంటున్నది హీరోయిన్ సాక్షి శివానంద్. ఏ ఆడపిల్ల అయినా మనసా వాచా కర్మణా తాను ప్రేమించిన వ్యక్తికి తన శీలాన్ని సమర్పించు కొంటుంది. ఇంకా చెప్పాలంటే స్త్రీకి శీలం అనేది పూజా పుష్పం వంటిది. భక్తురాలు ఆ పుష్పాన్ని తనకు తాముగా భగవంతుని పాదాల చెంత వుంచాలి గాని; భగవంతుడు ఏ భక్తురాల్నీ పూజా పుష్పం తీసుకరమ్మని శాసించకూడదంటున్నది వేదాంత ధోరణిలో.

### నింధూరంకు విపరీతమైన ఖర్చు

గులాబీ, నిన్నే పెళ్లాడతా వంటి చక్కని చిత్రాలు తీసిన దర్శకుడు కృష్ణవంశీ. కొత్త సినిమా సింధూరం. ఈ చిత్రంలో పేరున్న హీరో, హీరోయిన్లు లేరు. కాని ఇప్పటి వరకు ఈ చిత్రం కోసం రోజుకు రెండు లక్షల రూపాయల లెక్కన ఖర్చుపెట్టి 150 రోజుల్లో షూటింగ్ పూర్తి చేశారు. కృష్ణవంశీ మీద నమ్మకంతో నిర్మాతలు 3కోట్లకుపైగా ఈ చిత్రం కోసంఖర్చు పెట్టారు. విడుదలైతేగాని కృష్ణవంశీ సత్తా బయటపడదు.

### మోనికా నీతులు

ఇప్పటి కుర్రాళ్లంతా క్రైజీగా ఉంటున్నారు. సీరియస్‌నెస్ అనేది లేకుండా ఫాస్ట్‌గా వుంటున్నారు. ఇది వాళ్ల కెరియర్‌కి, సొసైటీకి కూడా మంచిది కాదంటున్నది తాజ్‌మహల్ ఫేం మోనికా బేడి. కెరియర్‌కి సంబంధించిన విషయాన్ని సీరియస్‌గా పట్టించు కోకుండా లైఫ్‌ని జాలీగా ఎంజాయ్ చేస్తూనే బ్యాలెన్స్‌గా వ్యవహరించాలి. లైఫ్ అంటే ఫాస్ట్‌గా గడిపేయడం కాదని యువకులకు హితోపదేశం చేస్తూంది మోనికా.

1.8.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:31 విడిప్రతి రూ.2.00లు Phone: 327354 Regd. No. HNL 16

# జమీన్ రైతు



SADHANA
PUBLIC SCHOOL
L.K.G. to X Std. - E.M.
Residential & Day School
GAYATHRI NAGAR,
NELLORE-4
Principal
Smt. C. Lakshmi,
M.A. Eng. Litt.

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

కోట్ల కొంపకు నిప్పు పెట్టడానికి...

# వైఎస్, జనార్ధనరెడ్డి కలుస్తారా?

రాజకీయాలలో ఎప్పుడైనా, ఏదైనా సంభవమే, ఈ రోజు పగతో, ప్రతీకారవాంఛతో మండి పడినవారు రేపు ప్రాణ స్నేహితుల వలె కలిసి తిరగగలరు; రాజకీయాలలో ఇది సర్వసాధారణం.

నిన్న మొన్నటి వరకు వైఎస్ రాజశేఖరరెడ్డికి, నేదురుమల్లి జనార్ధనరెడ్డికి ఉప్పులో నిప్పు; ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలేది కాదు. కాని ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. ఇద్దరి మధ్య శతృత్వం ఇద్దరికీ నష్టదాయకమనేటట్లు రూపు దాల్చింది రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయం. వారిద్దరి మనసుల్లో ఏమున్నా సయోధ్యత తక్షణావసరమై పోయింది.

కోట్ల విజయభాస్కరరెడ్డి వారినంతగా తరుముతున్నారు; వూపిరాడకుండా బిగించేస్తున్నారు. పిసిసి ఎన్నికలప్పటి నుంచి కోట్ల వారి పవరు వెయ్యి వోల్టుల విద్యుత్ బల్బు వలె ధగధగ మంటున్నది. పిసిసిలో వీరిద్దరినీ నిర్వీర్యులను చేసేశాడాయన. ఏ దశలోనూ వీరి మాట చెల్లుబాటు కాలేదు. వీరి అనుచరులెవరికీ పదవుల పందారం జరగలేదు. వారిద్దరినీ వారి వారి జిల్లాలకు మాత్రమే పరిమితం చేసేశాడు. వాస్తవానికి కోట్ల కంటే వీరిద్దరికే రాష్ట్ర వ్యాప్తంగా అనుచరులు, అభిమానులు ఎక్కువ. పార్టీ కోసం తమ తమ స్థాయిలలో కొద్దో గొప్పో పనిచేసేది వీరే! విజయభాస్కరరెడ్డి ఎప్పుడూ, ఏ దశలోనూ పార్టీని పట్టించు కున్నవాడు కాదు. కర్నూలులో తప్ప ఇంకెక్కడా, ఏ పార్టీ కార్యకర్తకు ఆపద వచ్చినా ఆయన లక్ష్య పెట్టడు; ఏ ఎన్నికల ప్రచారానికి వెళ్లడు; ఎవరికే సహాయమూ చేయడు. అటువంటి నిరుపయోగ వ్యక్తి పార్టీలో ప్రబల శక్తిగా ఎదగడమే విచిత్రం; అది కాంగ్రెస్‌లో మాత్రమే చెల్లుబాటయ్యే వ్యవహారం.

పిసిసి నుంచి ఎఐసిసికి విజయభాస్కరరెడ్డి ప్రతాపం ప్రసరిస్తూంది. రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎఐసిసి సభ్యులలో సింహభాగం విజయభాస్కరరెడ్డి తన్నుకపోయారు. కో ఆప్షన్ సభ్యులనూ పెరుక్కొన్నారు. ఈ సభ్యులందరినీ ఒక స్పెషల్ ఎయిర్ కండిషన్ కోచ్‌లో ప్లీనరీ సమావేశానికి తరలిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ తన గుప్పిట్లో వుందని ఢిల్లీ పెద్దలకు స్పష్టం చేయడానికి ప్లీనరీ సమావేశాన్ని వుపయోగ పెట్టుకోబోతున్నాడు విజయభాస్కరరెడ్డి. అదే స్పీడుతో వర్కింగ్ కమిటీకి ఆయన ఎన్నికై పోవడమూ ఖాయం. సిడబ్ల్యూసిలో ఆయనకొక్కడికి స్థానం లభించి, తాము బయట వుండవలసి వస్తే ముందు ముందు పార్టీలో తమ పరిస్థితి హీనమై పోతుందని వీరికి మనసులో బాధ వుంది. ఇప్పటికే ఆ బాధ అనుభవిస్తున్నారు కూడా!

ఈ పరిస్థితిలో ఏదో ఒకటి చేసి విజయభాస్కరరెడ్డి దూకుడుకు కళ్లెం వెయ్యమని ఈ ఇద్దరు నేతల అనుచరులూ వత్తిడి చేస్తున్నారు. మీరిద్దరూ కలిసి వుంటే తప్ప విజయభాస్కరరెడ్డిని అదుపు చేయలేరని, అది జరగకుంటే తమ భవిష్యత్ కూడా అగమ్యగోచరమౌ తుందని అనుచరులు వత్తిడి చేస్తున్నారు.

అయితే ఈ ఉత్తర, దక్షిణ ధృవాలు కలుస్తాయా? కలిసే అవకాశం వుందా? ఎంత అవసరం ఏర్పడినా మనసులోని బాధను అణచుకొని కలిసి పనిచేయగలరా? విజయభాస్కరరెడ్డి విషయంలో ఇద్దరి అవసరం ఒకటే అయినా - రాజకీయపరంగా ఇద్దరి ప్రయోజనాలూ విభిన్నం; వాటిని

(కొరవ 7 పేజీలో



తెబ్బయ్యేళ్ల క్రితం 1929 లో ఇప్పుడున్న చోట కస్తూరిదేవి విద్యాలయం ప్రారంభమైన భవనం.

## గునుపాటి ఇంట్లో మరొక విషాదం



గునుపాటి రామచంద్రారెడ్డి గారి మరణ దుఃఖం నుంచి తేరుకోక మునుపే మృత్యు దేవత వారి ఇంటిని మరొకసారి విషాదంలో ముంచింది. శ్రీ గునుపాటి శ్రీనివాసులురెడ్డి హఠాన్మరణం చెందారు. 24 తేదీ తీవ్రమైన గుండెపోటుతో కన్నుమూశారాయన. అనాయస మరణం; ఆ క్షణం వరకు ఆరోగ్యంగా, ఆనందంగా తిరుగుతిండినారు; కాంట్రాక్టు పనుల పర్యవేక్షణకు గుల్బరా

కొరవ 7 పేజీలో

# కస్తూరి దేవి స్కూలు ఎవరి స్వాంత ఆస్తి?

కస్తూరిదేవి విద్యాలయం పాలకవర్గం తీసుకొంటున్న నిర్ణయాలు ఆ పాఠశాల చారిత్రక నేపథ్యాన్ని, దాని స్థాపకుల నిస్వార్థ సంకల్పాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. డెబ్బయ్ఐదేళ్ల ఉజ్వల చరిత్ర కల్గిన ఈ స్కూలు - స్వర్గీయ పొణకా కనకమ్మ గారి విద్యా సంతానం. పొణకా కనకమ్మ ఎవరో ఈ తరం వారికి తెలియక పోవచ్చు. స్వాతంత్ర్య సమరోద్యమంలో, జమీందారీ వ్యతిరేకోద్యమంలో ప్రాణాలకు తెగించి, భోగభాగ్యాలు విడిచి, తన సర్వస్వం త్యాగం చేసిన వీర వనిత, విప్లవ నారీమణి శ్రీమతి కనకమ్మ. ఏతరం మహిళలకైనా స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కల్గించే ఉజ్వల జీవిత గమనం ఆ మహాతల్లిది. స్వాతంత్ర్యోద్యమం కొనసాగిన యాభై ఏళ్లూ జిల్లాలో సాంఘిక, రాజకీయ ఉద్యమకారులకు, ఉద్యమాలకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చిన గొప్ప దేశభక్తురాలు. పొట్లపూడిలోని ఆమె ఇల్లు విప్లవకారులు, కాంగ్రెస్ సమరయోధులు, నిలయంగా వుండేది. సంపన్న భూస్వామ్య కుటుంబానికి చెందిన ఆమె తన యావదాస్తిని స్వాతంత్ర్యోద్యమం కోసం అర్పించింది; ఎన్నో సార్లు జైలుకు వెళ్లింది; లాఠీ దెబ్బలు రుచి చూసింది; జమీందార్ల ఆగ్రహానికి గురై నానా అవస్థలు పడింది; ఆస్తులు పోగొట్టుకున్నది. అంతటి త్యాగి, పరాయణురాలు కనకమ్మగారు!

ఆమె స్థాపించిన విద్యాలయం ఇది. సరైన విద్యా వసతి లేక చదువులు మాని అజ్ఞానాంధకారంలో మ్రగ్గి పోతున్న మహిళలకు విద్యా గంధం సంతరించి పెట్టాలనే సదాశయంతో, స్వరాజ్య ఉద్యమ స్ఫూర్తితో కనకమ్మ గారు 1923లో ఈ పాఠశాల వీధిలోని చిన్న బాడుగింట్లో ప్రకాశం పంతులు గారి హస్తాల మీదుగా ప్రారంభమైన పాఠశాల ఎన్ని బాలారిష్టాలను అనుభవించిందో వర్ణించలేము. మొదట దీనికి జాతీయ విద్యాలయం అని నామకరణం చేశారు. అప్పట్లో ఆంధ్ర రాష్ట్రంలో మహిళల కోసం ఏర్పడిన ఒకే ఒక స్కూలు ఇది. స్వర్గీయ రాళ్లపల్లి రామసుబ్బయ్య అందులోని టీచరు; ఆయన ఉద్యోగ ధర్మంతో పనిచేయలేదు; ఉద్యమ ఆవేశంతో త్యాగ భావంతో, స్కూలుకు అంకితమై పోయి వుండేవారు. టౌన్‌లోని చాలా ఇళ్లలో ఖాళీ ముంతలు పెట్టి,

**పొణకా కనకమ్మ కలల పంటగా వెలసిన విద్యాలయాన్ని వ్యాపారులు, రాజకీయ బేహారులు తమ స్వాంతం చేసుకున్నారు- ఆమె వూరు, పేరు కన్పించకుండా చేసేస్తున్నారు!**

# రాయి – తురాయి

## గుంటూరు శేషేంద్ర శర్మ వచన కవిత్వంలో కమ్మని కల్పనలు

"మబ్బులు తువాళ్లు" అనేది శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ వ్రాసిన వచన కవిత. నాలుగే నాలుగు చిన్న వాక్యాలు.(ఆంధ్రజ్యోతి 21.7.97) ఆ చిరు వాక్యాలు వెల్లడించే భావాలు అందమైనవి; ఆలోచింప జేసేవి. శైలిలో సారళ్యం - భావంలోని తారళ్యం తటాలున పఠితృహృదయాన్ని చేజిక్కించుకొని, తిరిగ్గా బుద్ధికి పనికల్పించి, ఉద్దిష్టార్థాన్ని ఊహించ కోమంటాయి. నేటి వచన కవితల్లో

[illegible]

చాలా వాటిలో యీ సులక్షణాలు మృగ్యం.

"ఒక్క మబ్బుముక్కా డా వర్షం కురిసే
ధైర్యం లేదు
ఈ భయంకర బంజరు భూమి మీద"

ప్రకృతికి మానవుడికి అవినా భావ సంబంధం ఉంది. ప్రకృతి శోభాయ మానంగా ఉంటే మనిషి బ్రతుకు కూడా హాయిగా సాగుతుంది. దురాశతో మనిషి ప్రకృతిని కొల్లగొట్టడం మొదలిడితే, ప్రకృతి చేతులు ముడుచుక కూర్చోదు; ప్రత్యపకారం చేసి పగతీర్చు కొంటుంది.

పచ్చదనం నిప్పచ్చరమైన భూమి మీద వర్షించడానికి మబ్బుకు కూడా భయమేస్తుందనడం మనుజుడిలోని దనుజ స్వభావాన్ని వెల్లడించడం. భూమ్మీద పాపం పెరిగితే చినుకు రాలదని మన పెద్దల మాట. చెట్టూ చేమల్నీ కూల్చడం, విచక్షణ లేకుండా అడవుల్ని నరికి దొంగ వ్యాపారాలు చెయ్యడం - ఇవన్నీ పాప కార్యాలే. పాపుల్ని చూస్తే మేఘాలనే పుణ్యాత్ములకు భయం కలగడం సహజమే. ఫలితంగా చినుకు రాలక వరుపుతీత, కరువు కాటకాలు నేలమీద.

కొరవ 8 పేజీలో



మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల తరపున ఛైర్మన్ వివేకానందరెడ్డిని సత్కరిస్తున్న కె.వి.ఆర్. స్కూల్ హెడ్మాస్టర్ బి.వి. చలపతి.

# ఎంచుకున్న కథాంశం మంచిదే- కాని చిత్రం తీసిన తీరే పరమచెత్త!

### రథయాత్ర

### గ్రిద్దలూరు గోపాలరావు

ప్రస్తుత మన దేశ కుటిల, స్వార్థపూరిత రాజకీయ చిత్ర పటాన్ని వెండితెర మీద పంచింది ఎస్. గోపాలరెడ్డి నిర్మించిన "రథయాత్ర" చిత్రం. ఈనాడు ప్రజా రాజ్యంలో అవినీతి, పదవీ వ్యామోహాల ప్రాబల్యం పెరిగిపోయింది. రౌడీ రాజ్యం ప్రధాన పాత్ర వహించింది. రాక్షసత్వం పురివిప్పి ఘర్షణలు, హత్యలు, రక్తపాతం మాన భంగాలు సృష్టిస్తున్నది. ఈ అంశాలన్నీ ప్రజాస్వామ్యం గుండెల మీద నెత్తుటి మరకలుగా నిలిచి పోతున్నాయి. దేవాలయం భూములను స్వాహా చెయ్యటం, దేవుని నగలు అపహరించటం, పదవుల్లో వున్న పెద్దల స్వార్థానికి విలువు టద్దంపట్టున్నాయి. అవినీతి పరులైన రాజకీయ నాయకుల ధన దాహం సృష్టించిన దాణాస్కాం, హవాలా, సెంట్‌కిట్స్ వంటి కేసులు స్వతంత్ర దేశపు చరిత్రలో మచ్చలయ్యాయి. ఈ హింసాత్మకాన్ని, ఈ అప్రజాస్వామ్యాన్ని, ఈ కలుషిత రాజకీయాన్ని ఆధారం చేసుకొని కోడి రామకృష్ణ దర్శకత్వంలో "రథయాత్ర" చిత్రం రూపుదాల్చుకుంది.

మంచి కోసం, మత సామరస్యం కోసం ప్రజారక్షణ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, మానవత్వ మున్న నేతలు; దేవుళ్ళ రథోత్సవాల్లగా రథయాత్ర సాగిస్తుంటారు. కాని, ఈనాడు స్వార్థపరులు, అవినీతి పరులు, పదవీ వ్యామోహాలు వారి మీద విరుచుకపడ్డ ఆరోపణలను కప్పి పుచ్చుకునేందుకు, తాము నీతి పరులమని చాటుకొనేందుకు చేజారి పోయిన తమ పదవులను మరలా చేజిక్కుంచు కునేందుకు రథయాత్రలు సాగిస్తున్నారు. ప్రచారం చేస్తున్నారు. ప్రజలను మోసగించి తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి, ప్రజా పురోభివృద్ధికి అడ్డు తగిలే కుటిలరాజకీయ నాయకుల రథయాత్రలు సాగనివ్వ కూడదన్నది ఈ చిత్రం ఉద్దేశ్యం. అలాంటి రథయాత్రలు సాగించే స్వార్థపరులను జగన్నాథ రథచక్రాలతో తొక్కించాలన్నది ఈ చిత్రం సందేశం.

ఈ విషయాలేకాక, ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడటం, ఎమ్మెల్యేల సంతకాలు సేకరించటాలు, ఎమ్మెల్యేలను బస్సుల్లో గవర్నరు దగ్గరకు తీసుకపోవటాలు ఎమ్మెల్యేలను దాచి పెట్టటం, చంద్రస్వామి వంటి స్వాములు రాజకీయాల్లో రొచ్చు సృష్టించటాలు, ఇలాంటి విషయాలన్నీ కూడా చాలా పాతవి. వీటి మీద ఇప్పుడు భార్గవ ఆర్ట్స్ వారికి మోజు కలిగి కథ అల్లటం జరిగింది. ఈ పాత విషయాలను దర్శకుడు కొత్త ధోరణిలో చూపాడా అంటే అదీ లేదు. ముఖ్యమంత్రి పదవికి సంతకాలు సేకరించటాలు, దేవాలయపు ఆస్తులు అపహరించటాలు, రౌడీల దౌర్జన్యం అంతా మామూలు పాత ధోరణిలోనే సాగాయి. సాదా సీదా చిత్రాల్లో కనిపించే హీరో, హీరోయిన్ల పగటి కలల పాటల దృశ్యాలు, హీరోను ప్రేమించిన రెండో హీరోయిన్ శృంగార చేష్టలు, రౌడీల దాడులు, ఫైటింగులు ఈ చిత్రంలోనూ

కొరవ 8 పేజీలో


స్వదేశాగమనం



Dr. ANIL KUMAR REDDY. I
M. B., B. S., D. Diab. (Yugoslavia)
DIABETOLOGIST
Fellow International Diabetes Federation (Finland)
Member, European Association for Study of Diabetes (Germany)
Member, Research Society for Study of Diabetes.

anil diabetes centre
POGATHOTA, NELLORE - 524 001.

1995
ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్, బెల్జియంవారి "ఫెలోషిప్" పురస్కారం

1996
ప్రథమ అంతర్జాతీయ డయాబెటిస్ సదస్సు, డెన్మార్క్‌వారిచే "యువ శాస్త్రవేత్త" అవార్డు బహుకరణ

1997
నెదర్లాండ్స్, ఫిన్‌లాండ్‌వారి ఆహ్వానంపై అంతర్జాతీయ మధుమేహ సదస్సులో పాల్గొని మరియు లండన్‌లో డయాబెటిస్ రీసర్చ్ సెంటర్‌లో డయాబెటిస్‌లో నూతన ప్రక్రియపై అధ్యయనంచేసి, డయాబెటిస్ వ్యాధి నివారణా ప్రయత్నంలో సింహపురి గర్వించదగ్గ

"యువ శాస్త్రవేత్త" డా॥ అనిల్ కుమార్‌రెడ్డి
స్వదేశానికి తిరిగి వచ్చిన తరుణాన
మా హృదయ పూర్వక
అభినందనలు తెలుపుతూ ...

... స్నేహితులు, శ్రేయోభిలాషులు

AISHWARYA - VAMSI ADS, NLR.

# అశ్రుతర్పణం!



మాకు ఆదర్శమూర్తులైన

# శ్రీ గునుపాటి శ్రీనివాసులు రెడ్డి గారు

**24.7.97** తేది గురువారం తన **66**వ సంవత్సరమున స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు శాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్ధిస్తున్నాము.

**ఉత్తరక్రియలు** **2.8.1997** తేది శనివారం హైదరాబాదులోని మా స్వగృహమున జరుపబడును. కాన బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

ఇట్లు

| | |
|---|---|
| **సులోచనమ్మ**<br>భార్య | **శివకుమార్ రెడ్డి**<br>కుమారుడు |

| | | | | |
|---|---|---|---|---|
| **శైలజ**<br>కుమార్తె | **భారతి**<br>కుమార్తె | **రంగారెడ్డి**<br>తమ్ముడు | **దొడ్ల పద్మావతమ్మ**<br>సోదరి | **సంయుక్త**<br>కోడలు |

| | | | |
|---|---|---|---|
| **ఎన్. ప్రదీప్ రెడ్డి**<br>అల్లుడు | **బి. సురేష్ రెడ్డి**<br>అల్లుడు | **టి. రాజగోపాల రెడ్డి**<br>బావమరిది | **టి. సుబ్బరామరెడ్డి**, ఎం.పి.<br>బావమరిది |